క్లుప్తంగా

ఆధ్యాత్మికతతో సత్ప్రవర్తన



తుకారాంను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

వాంకిడి: ఆధ్యాత్మికత భావంతో సత్ప్రవర్తన అలవడుతుందని వాంకిడి మాజీ సర్పంచ్ బండె తుకారాం అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ సద్గురు పూలాజీ బాబా ధ్యాన మందిరం వద్ద నిర్మించిన నూతన షెడ్డును శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆయన ప్రారంభించారు. షెడ్డు నిర్మించినందుకు ఆలయ కమిటీ సభ్యులు తుకారాంను సన్మానించారు. జాగృతి జిల్లా అధ్యక్షుడు కిర్మిల వినోద్, రాకేశ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న బీజేపీ నాయకులు

పెంచికల్‌పేట్: మండలంలోని అగర్‌గూడ గ్రామానికి చెందిన గిరుగుల్ల భీమక్కకు రూ.34వేలు, కేర్కరి అమృతకు రూ. 51వేలు, చేడాయి గ్రామానికి చెందిన గొబిరే రమేశ్‌కు రూ.60వేలు చొప్పున సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కాగా బీజేపీ నాయకులు శుక్రవారం అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు రాజేశ్వర్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, బీజేవైఎం మండల అధ్యక్షుడు సంతోష్, నాయకులు కిషన్, శ్రీనివాస్, తుకారాం, కమలాకర్, చిన్నన్న, చంద్రన్న, ప్రభాకర్, రాజన్న, మధుకర్, నగేశ్, నానయ్య, శ్రీనివాస్, పోషన్న, బాబాజీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

జైత్‌పూర్ పంచాయతీ కార్యదర్శికి ప్రశంసాపత్రం



ప్రశంసాపత్రం అందుకుంటున్న శరణ్య

వాంకిడి: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో జైత్‌పూర్ పంచాయతీ కార్యదర్శి చెంద్రి శరణ్య ఉత్తమ పనితీరు కనబర్చిన కార్యదర్శిగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. కలెక్టర్ వెంకటేశ్ దోత్రే, రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంపీవో జావిద్, ఏపీవో శ్రావణ్ కుమార్ అభినందించారు.

సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం



ఎమ్మెల్యేకు స్వీట్లు తినిపిస్తున్న నాయకులు

కెరమెరి: ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఎన్నిక చెల్లదంటూ కాంగ్రెస్ నాయకుడు శ్యాంనాయక్ వేసిన పిటిషన్ చెల్లదంటూ సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంపై శుక్రవారం మండల బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆసిఫాబాద్‌లోని కోవ లక్ష్మి నివాసానికి వెళ్లి మిఠాయి తినిపించారు. మాజీ ఎంపీపీ పెందోర్ మోతిరాం, మాజీ వైస్‌ఎంపీపీ అబ్దుల్ కలాం, ఆనంద్‌రావు, అంబాజీ, నాయకులు దండు, జగన్నాథ్‌రావు, రఘునాథ్, కంబాల వినేష్ తదితరులు ఉన్నారు.

రక్తదాన శిబిరం

ఆసిఫాబాద్: 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని పిన్ యూనిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రక్తదానం చేశారు. ఫౌండేషన్ డైరెక్టర్లు రుకుం శ్రీనివాస్, ఒరగంటి వెంకటస్వామి, అయ్యూబ్‌ఖాన్, కల్లూరి సతీశ్ కుమార్ పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు

నేరడిగొండ: గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు హెచ్‌ఈవో పవార్ రవీందర్ తెలిపారు. శుక్రవారం మండలంలోని కొర్టికల్(కె) గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. 45 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

మంచిర్యాలఅర్బన్: ఆకతాయిల ఆటకట్టించి మహిళలకు రక్షణ కల్పించడమే షీటీమ్ కర్తవ్యమని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని షీటీమ్ సభ్యులు పేర్కొన్నారు. స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహంలో శుక్రవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్‌నేరాలపై వివరించారు.



కెరమెరి: మహనీయుల వేషధారణలో..



పెంచికల్‌పేట్: వేషధారణలో చిన్నారులు



కాగజ్‌నగర్‌టౌన్: వేషధారణలో శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాల చిన్నారులు

మువ్వన్నెల జెండా రెపరెపలు

జిల్లాలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. కాగజ్‌నగర్ పట్టణంలోని గాంధీ చౌక్, ఎమ్మెల్యే నివాసం, ప్రజాకార్యాలయం, లారీ చౌరస్తా, నౌగాంబస్తీ, తెలంగాణ తల్లి చౌరస్తాల్లో ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు జెండా ఎగురవేశారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. ఆయా గ్రామాల్లో విద్యార్థులు జాతీయ జెండాలతో ర్యాలీ తీశారు. చిన్నారులు వివిధ మహనీయుల వేషధారణలో అలరించారు. కాగజ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ రామానుజం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్నతాధికారులు జెండా ఆవిష్కరించి జాతీయగీతం ఆలపించారు. - సాక్షి నెట్‌వర్క్



దహెగాం: ఎంపీడీవో కార్యాలయంలో..



లింగాపూర్: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో రామచందర్



కాగజ్‌నగర్‌టౌన్: తహసీల్దార్ కార్యాలయంలో..



దహెగాం: మొక్కలు నాటుతున్న తహసీల్దార్ మునవార్ షరీఫ్



కాగజ్‌నగర్‌టౌన్: కాగజ్‌నగర్ పట్టణంలోని పలు వీధుల్లో శోభాయాత్ర నిర్వహిస్తున్న విద్యార్థులు



కాగజ్‌నగర్‌టౌన్: కాగజ్‌నగర్‌లోని అంబేడ్కర్ చౌరస్తాలో డంబెల్స్ ప్రదర్శన చేస్తున్న పాఠశాల విద్యార్థులు



వాంకిడి: జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో వేషధారణలో విద్యార్థులు



కాగజ్‌నగర్‌టౌన్: కాగజ్‌నగర్‌లో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు



కెరమెరి: తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ భూమేశ్వర్



కాగజ్‌నగర్‌టౌన్: ఎమ్మెల్సీ దండె విఠల్ నివాసంలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



కాగజ్‌నగర్‌టౌన్: పీఏసీఎస్‌లో జెండా ఎగురవేస్తున్న చైర్మన్ ఉమామహేశ్వర్‌రావు



బెజ్జూర్: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో ప్రవీణ్ కుమార్



ఆసిఫాబాద్ : జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో..



ఆసిఫాబాద్‌రూరల్: ఎంపీడీవో కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్



కౌటాల: జాతీయ జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్, నాయకులు



ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో..



రెబ్బెన: తహసీల్దార్ కార్యాలయంలో..

మునిగిన పంట.. అన్నదాతకు నష్టం



దహెగాం: గిరవెల్లి శివారులో నష్టపోయిన పత్తిని పరిశీలిస్తున్న ఏఈవో



పెంచికల్‌పేట్: గుండెపల్లి శివారులో నీట మునిగి వాడిపోయిన పత్తి మొక్కలు

పెంచికల్‌పేట్: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు అన్నదాతలకు తీరని నష్టం చేకూరుస్తున్నాయి. జిల్లాలో పెద్దవాగు పరీవాహక ప్రాంతాల్లోని పెంచికల్‌పేట్ మండలం ఎల్కపల్లి, ఎల్లూర్, పెంచికల్‌పేట్, అగర్‌గూడ, గుండెపల్లి, కమ్మర్‌గాం, నందిగామ గ్రామాల శివారులో పత్తి చేలను వరద ముంచెత్తింది. గురువారం పలుచోట్ల వరద తగ్గుముఖం పట్టగా మొక్కలు బురదలో వాడిపోయి కనిపించాయి. గత నెలలో సైతం ప్రాణహిత నదీ వరదలతో మురళీగూడ, జిల్లెడ, నందిగామ గ్రామాల్లో సుమారు 300 ఎకరాల్లో పత్తి పంట నీటమునిగింది. ప్రభుత్వం సర్వే నిర్వహించి పరిహారం అందించాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు.

దహెగాంలో..

దహెగాం: మండలంలో గత రెండు రోజులుగా వర్షం కురువడంతో తెల్లవారు జామున వరదల వల్ల పంటలు కొట్టుకుపోయాయి. పెద్దవాగు, ఎర్రవాగుల్లోకి భారీ వరద రావడంతో పరీవాహక ప్రాంతాల్లో సాగవుతున్న పత్తి, వరి పంటలు కొట్టుకుపోయాయని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. మండలంలో సుమారు 5వేల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లిందని వ్యవసాయాధికారులు అంచనా వేశారు. పెద్దవాగు, ఎర్రవాగు పరీవాహక ప్రాంతాలు ఇట్యాల, కోత్మీర్, బీబ్రా, ఐనం, ఒడ్డుగూడ, గిరవెల్లి, గెర్రె, కర్జి, ఈటపల్లి, కుంచవెల్లి తదితర గ్రామాల్లో పంటలు కొట్టుకుపోయాయని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి పంటలు నష్టపోయిన వారికి పరిహారం మంజూరు చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

అదుపు తప్పితే.. అంతే



కౌటాల: కౌటాల-కాగజ్‌నగర్ ప్రధాన రహదారిపై నిత్యం వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ మార్గంలోని పలు వాగులపై 30 ఏళ్ల క్రితం వంతెనలు నిర్మించారు. అధికారులు వంతెనల నిర్వహణను గాలికి వదిలేయడంతో అవి శిథిలావస్థకు చేరాయి. కౌటాల మండలం ముత్తంపేట వాగు, సిర్పూర్(టి) మండలం పారిగాం వాగుపై గల వంతెనల రక్షణ దిమ్మెలు విరిగిపోగా ఇనుప చువ్వలు బయటకు తేలి ప్రమాదకరంగా మారాయి. ప్రమాదాలు జరగక ముందే అధికారులు స్పందించి వంతెనలకు మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.



'గ్రామస్తులు ఆందోళన చెందవద్దు'

భీంపూర్: మండలంలోని పిప్పల్‌కోటి గ్రామంలో క్షుద్రపూజల పేరిట గుర్తు తెలియని వ్యక్తులు ఏర్పాటు చేసిన వస్తువులను చూసి గ్రామస్తులు శుక్రవారం భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు మూఢ విశ్వాసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆధునిక యుగంలో ప్రజలు చైతన్యవంతంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జాదవ్ కీరు, కానిస్టేబుల్ ఆశిష్ కుమార్, యువకులు పాల్గొన్నారు.

అనాథ వృద్ధుడు ఆశ్రమానికి తరలింపు



వృద్ధుడిని ఆటోలో తరలిస్తున్న ఎస్సై

దహెగాం: గత కొన్ని రోజులుగా మండలంలోని ఇట్యాల గ్రామ సమీపంలో 70 ఏళ్ల అనాథ వృద్ధుడు సంచరిస్తుండగా, కొందరు యువకులు ఎస్సై విక్రమ్‌కు సమాచారం అందించారు. దీంతో ఎస్సై వృద్ధుడు ఆకలితో అలమటిస్తున్నట్లు గుర్తించి శుక్రవారం భోజనం పెట్టించారు. అనంతరం వృద్ధుడిని మంచిర్యాలలోని కల్వరి అనాథ ఆశ్రమానికి తరలించారు. 50 కేజీల బియ్యంతో పాటు కొంత నగదు కూడా అందజేశారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



కాగజ్‌నగర్‌టౌన్: చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న పాలకవర్గ సభ్యులు



బెజ్జూర్: సీఎం, మంత్రి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

కాగజ్‌నగర్‌టౌన్: సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చిత్రపటాలకు వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలకవర్గ సభ్యులు కార్యాలయం ఆవరణలో శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. పాలకవర్గ పదవీ కాలాన్ని ఆరు నెలలు పొడిగించిన సందర్భంగా కొత్తపేట సహకార సంఘం ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. చైర్మన్ ఉమామహేశ్వర్‌రావు, వైస్‌చైర్మన్ నగునూరి తిరుపతి, డైరెక్టర్లు రాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ సుద్దాల దేవయ్య, వైస్ చైర్మన్ తిరుపతి పాల్గొన్నారు.

బెజ్జూర్‌లో..

బెజ్జూర్: మండల కేంద్రంలోని సొసైటీ వద్ద శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. డైరెక్టర్లు, చైర్మన్‌ల పదవీకాలం ఆరు నెలలు పొడిగించిన సందర్భంగా క్షీరాభిసేకం చేసినట్లు చైర్మన్ ఓంప్రకాశ్ తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్‌కు సైతం కృతజ్ఞతలు తెలిపారు.

నాసిరకంగా రోడ్డు పనులు

జైనథ్: మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా నుంచి నిర్మిస్తున్న జాతీయ రహదారిని నాసిరకంగా నిర్మిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంవత్సరం నుంచి పనులు చేస్తుండగా.. పనులు పూర్తికాకముందే రోడ్డుపై పగుళ్లుతేలాయి. వేల కోట్లు ఖర్చుపెట్టి నిర్మిస్తున్న రోడ్డు నాలుగు రో జులకే అధ్వానంగా మారిందని వాపోతున్నారు. ప్రభుత్వ నిధులు వృథా అవుతున్నాయన్నా రు.

మండల పరిషత్ సిబ్బందికి వైద్య పరీక్షలు

బోథ్: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కార్యాలయ ఉద్యోగులు, పంచాయతీ సిబ్బందికి, కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సీహెచ్‌సీ హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు.

విజేతలకు బహుమతులు పంపిణీ

కైలాస్‌నగర్: జిల్లా కేంద్రంలోని ఆఫీసర్స్ క్లబ్‌లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన సభ్యులకు శుక్రవారం బహుమతులు అందించారు. పలు ప్రధాన క్రీడాంశాల్లో విజేతగా నిలిచిన క్లబ్ స్పోర్ట్స్ సెక్రటరీ ధనుంజయ్‌కి ఓవరాల్ ఛాంపియన్ షిప్ అందించారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ చౌహాన్ జైవంత్, అనిత, డి. ప్రసాద్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా గోకులాష్టమి వేడుకలు

బజార్‌హత్నూర్: మండలంలోని ఏసాపూర్, చందు నాయక్‌తండా, మంజరంతండా, గోకొండ, బుర్కాపల్లి గ్రామాల్లో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను మథురా సమాజ్ మహిళలు ఘనంగా నిర్వహించారు. పవిత్రమైన పుట్ట మన్నుతో చిన్ని కృష్ణుడి విగ్రహం తయారుచేసి పూజలు చేశారు.